నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, శుక్రవారం 7 మార్చి 2025 | MAHABUBNAGAR NARAYANPET

పరిహారం చెల్లించాల్సిందే..

ఉదండాపూర్ ప్రాజెక్టు వద్ద దీక్ష చేపట్టిన నిర్వాసితులు

- 18 ఏండ్లు నిండిన వారికి ప్యామిలీ ప్యాకేజీ ఇవ్వాలి
- ప్రాజెక్టు పనులను అడ్డుకొన్న నిర్వాసితులు

జడ్చర్లటౌన్, మార్చి 6: పాలమూరు-రంగారెడ్డి ఎత్తి పోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న ఉదం డాపుల్ రిజర్వాయర్ ప్రాజెక్టులో భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులందరికీ ప్యాకేజీ పెంచి పరిహారం చెల్లిం చాలని డిమాండ్ చేస్తూ మహబూ బ్‌ నగ ర్ జిల్లా జడ్చర్ల మండలంలోని ఉదం డాపుల్‌లో నిర్వాసితులు ఆందో ళకు దిగారు. గురువారం ఉదయం ఉదం డాపుల్ నిర్వాసితులు, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో ప్రాజెక్టు పనుల వద్దకెళ్లి అడ్డుకున్నారు. నిర్వాసితులకు ప్యాకేజీ పరి హళం చెల్లించే వరకు పనులు చేయెద్దని హెచ్చరిం చారు. ప్రాజెక్టు కట్ట వద్ద నిర్వాసితులు టెంట్ వేసు కొని దీక్ష చేప ట్టారు. జడ్చర్ల ఎస్సై జయ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది అక్కడికి చేరుకొని నిర్వాసితులతో మాట్లా డారు. ఏదైనా ఉంటే అధికారులతో మాట్లా డాలని, ప్రాజెక్టు పనులను అడ్డగిం చొద్దని సూచిం చారు. ప్రాజెక్టు వద్ద శాంతియుతంగా పరిహారం కోసం నిర్వాసితులు దీక్ష చేపడుతుండగా, మరోవైపు పోలీసులు భారీగా మోహరించి నిర్వాసితులను దీక్షను తొలగించేందుకు యత్నిం చారు. ప్రాజెక్టు పనులను అడ్డుకుంటూ ఆందో ళ చేస్తే కేసులు నమోద వ్రూయని పోలీసులు హెచ్చరించగా, పోలీసు కేసులకు భయపడమని న్యాయం కోసం మా పోరాటం జరుగుతుందని నిర్వాసితులు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు నిర్వాసితులు మాట్లాడుతూ.. 2021 కటాప్ తేదీ తర్వాత 18ఏండ్లు నిండిన ప్రతిఒక్కరికీ ప్యామిలీ ప్యాకేజీ పరిహారం చెల్లిం చాలని డిమాండ్ చేశారు. ఉదండాపూర్ నిర్వాసితులందరికీ ప్యాకేజీ పెంచి ఇస్తామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి హామీ మేరకు అధికారుల సర్వేకు సహకరిం చుకున్నారు. సర్వే పూర్తయి వారం గడుస్తున్నా.. ఇప్పుడు ప్యాకేజీ పరిహారం గురించి ప్రభుత్వం నుంచి జీవో రావాలని కలెక్టర్ చెబుతున్నారన్నారు. అందుకే మళ్లీ ప్రాజెక్టు పనులను అడ్డుకొని పోరాటం కొనసా గిస్తున్నామని తెలిపారు. తమ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. అధికారుల మాటలు నమ్మే స్థితిలేదని.. నేరుగా సీఎంతో మాట్లాడిస్తే ఒప్పుకుంటామని నిర్వాసితులు చెప్పారు.

72 వేల మంది రైతులకు పెండింగ్..

ప్రభుత్వం చెబుతున్న లెక్క ప్రకారం ఇంకా 72 వేల మంది రైతులకు రైతు భరోసా అందలేదు.ఇప్పటికే వేశామని చెబుతున్న లెక్కల్లోని రైతులే వందలాది మంది బ్యాంకుకు వెళ్లి నిరాశతో వెనుదిరుగుతున్నారు.ఇప్పటి వరకు మూడెకరాల భూములున్న రైతుల వరకే భరోసా వేసినట్లు ప్రభుత్వమే చెబుతున్నది.ఇక మిగిలిన రైతుల పరిస్థితి ఏమిటన్నది అంతుబట్టడం లేదు.యాసంగిలో నాట్లు వేసిన రైతులు రెండు నెలలుగా ఎదురు చూస్తున్నారు. ఏదో సరే సర్కార్ వేస్తుంది కదా అనుకుంటే వేసిన రైతులది ఒక బాధ ఉంటే,ఇంకా వేయని రైతులది మరోబాదలా ఉంది. వీటన్నిటినీ పరిశీలిస్తే...గడువులేని రైతు భరోసాగా ప్రభుత్వ వ్యవహారం కనిపిస్తున్నదని రైతన్నలు విమర్శలు చేస్తున్నారు.

తొలగించింది ఒక శాతమే..

రైతుబంధు మొత్తం పంటలు పండని భూములకే బీఆర్ఎస్ ప్రభుత్వం వేసిందని తప్పుడు ప్రచారం చేసిన కాంగ్రెస్ ఏకంగా ఈ పథకాన్ని ఎత్తివేయాలని ఎత్తులు వేసింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతుబంధు అంతా బోగస్ అంటూ రైతులకు ఉపయోగం లేదని,కేవలం బినామీలకు మాత్రమే లాభం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు గగ్గోలు పెట్టారు. తీరా ప్రభుత్వంలోకి కాంగ్రెస్ వచ్చిన అనంతరం రైతుబంధు పడిన భూముల లెక్కలను తీశారు. జిల్లాలో ప్రతి సీజన్‌కు బీఆర్ఎస్ సర్కార్ 226 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తూ వచ్చింది. ఈ లెక్కన అధికారులు జిల్లాలో గుర్తించిన రోడ్లు,రియల్ ఎస్టేట్ రంగంలోని ప్లాట్లు,భీమా కాల్వలను గుర్తించి తీసివేస్తే 3415 ఎకరాలు లెక్కలో నుంచి తొలగించారు. వీటిలో కేవలం రెండు మండలాలు పెబ్బేరు,వనపర్తిలలోనే 1200 ఎకరాలున్నాయి. మిగిలిన మండలాల్లో వంద ఎకరాలకు అటు..ఇటుగా ఉన్నాయి. ఇలా ప్రతి సీజన్‌కు ప్రభుత్వం వేస్తున్న రైతుబంధు డబ్బులకు పర్సంటేజీ లెక్కన తీస్తే ....కేవలం ఒక్క శాతం నిధులు మాత్రమే సేద్యం చేయని భూములకు వచ్చినట్లు లెక్క తేలింది. బదనాం జాస్తీ...ఆచరణలో నాస్తీ అన్నట్లు లెక్కలు తేలిన అనంతరం రైతుబంధు దుర్వినియోగం అయ్యిందనే ప్రసంగాలు మూగబోయాయి.

కొనసాగుతున్న నీటి విడుదల

అయిజ, మార్చి 6 : కర్ణాటకలోని తుంగభద్ర డ్యాం నుంచి నీటి విడుదల కొనసాగు తోంది. ఆర్డీఎస్ ఆయకట్టుతోపాటు కర్నూల్ జిల్లాలో సాగైన పంటలకు.. పలు గ్రామాలకు తాగునీటి కోసం నీటిని వదులుతున్నారు. ఆర్డీఎస్, కేసీ కెనాల్ 4 వేల క్యూసెక్కులు వదలనున్నట్లు ఈఈ విజయ్‌రెడ్డి తెలిపారు.



అరకొరగానే భరోసా!

రైతుభరోసా సాయాన్ని ప్రభుత్వం అరకొరగానే అందిస్తున్నది. మొదలై 40 రోజులు దాటినా ఇప్పటి వరకు చాలా మంది ఖాతాల్లో డబ్బులు పడకపోవడంతో కర్షకులు ఆందోళన చెందుతున్నారు. వనపర్తి జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించి మొత్తం 1,95,164 మంది రైతులు వివిధ పంటలు సాగు చేశారు. వీరిలో 1,68,250 రైతులకు రైతుభరోసా నిధులు రూ. 165,72,06,084 ట్రెజరీకి పంపినట్లుగా సర్కారు చెబుతోంది. వీరిలో మార్చి 2వ తేదీ వరకు 1,22,937 మందికి రూ.91, 23,74,261 బ్యాంకుల్లో జమయ్యాయి. ఇంకా 72 వేల మందికి సాయం అందాల్సి ఉన్నది.

వనపర్తి, మార్చి 6 (నమస్తే తెలంగాణ) : పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ సర్కారు రైతన్నకు వెన్నుదన్నుగా నిలువగా.. ఏడాదిన్నర పాలనలోనే కాంగ్రెస్ సర్కారు రైతన్నకు వెన్ను పోటు పొడిచింది. ఊకదం పుడు ఉపన్యాసాలు తప్పా.. ఆచర ణలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఈ ఫలితంగానే నిత్యం రైతులు రోడ్ల వైకి వచ్చి ధర్నాలు చేసే పరిస్థితులు దాపురించాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏడాదికి రైతు భరోసా పెట్టుబడి సాయంగా రూ.15వేలు ఇస్తామని గొప్పలు చెప్పి తీరా రెండు పంటలు ఎగ్గొట్టి చివరకు రూ.12వేలు ఇస్తామని చెప్పారు. అందులోనూ కేవలం కొందరికి మాత్రమే ఇవ్వగా, ఇంకా చాలా మంది రైతులకు రాకపోవడంతో బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

- వనపర్తి జిల్లాలో ఇంకా పలువురికి..
- ట్రెజరీకి పంపినా ఇంకా బ్యాంకులకు చేరని డబ్బు
- చెప్పలరిగేలా తిరుగుతున్న రైతులు
- 72వేల మందికి ఇంకా పెండింగ్
- ఆందోళనలో అన్నదాతలు

రైతు భరోసానే కాకుండా 8నెలలుగా అర్హత ఉండి రుణమాఫీ కాని రైతులు సైతం కార్యాల యాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. మూడెకరాల వరకే వేశామంటూ చెబుతున్నా రైతులకు స్పష్టత లేదు.

వనపర్తి జిల్లాలో 1.95 లక్షల మంది..

వనపర్తి జిల్లాలో 1,95,164 మంది రైతులు యాసంగి సాగు ఋణాలను చేపట్టారు. ఇలా సాగు చేసిన రైతులకు ప్రభుత్వం రైతు భరోసాను అందిస్తామని ప్రకటించింది. గతంలో కంటే మరో మూడు వేలు అధికంగా ఎకరాకు ఇస్తామని ఎ న్నికల ముందు హామీ ఇచ్చినా తీరా అది అమలు చేయలేదు. ప్రతి ఏటా రెండు పంటలకు టంచన్‌గా రైతుబంధు తీసుకున్న అన్నదాతలకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో నిరాశలో పడ్డారు. హామీల ప్రకటనలు...ప్రసంగాల హోరులో కాంగ్రెస్ నాయకులను నమ్మిన రైతులకు రైతుబంధును అందించడంలో ఇక్కట్లకు గురి చేస్తూ వస్తున్నారు.

ట్రెజరీకి పంపిన లెక్క ఇదే..

జిల్లాలో 1.95 లక్షల మంది రైతులుంటే.. వీరిలో 1,68,250 రైతులకు రైతుభరోసా నిధులు రూ. 165,72,06,084లు ట్రెజరీకి పంపినట్లుగా ప్రభుత్వం చెబుతున్నది. అలాగే వీరిలో మార్చి 2వ తేదీ వరకు 1,22,937 మందికి రూ.91, 23,74,261 బ్యాంకుల్లో జమ అయినట్లు లెక్కఉన్నాయి. వీరిలో 714 మంది రైతులకు బ్యాంకుల్లో అకౌంట్లు సక్రమంగా లేకపోవడం, ఇతర కారణాలతో రూ.46,52,044 జమ అవ్వలేదని గుర్తించారు. అకౌంట్లలో పడ్డాయని అధికారులు చెబుతున్నా చాలా మంది రైతులు బ్యాంకులకు వెళ్లి పడలేదని తెలుసు కొని నిట్టూర్చుస్తూ వెను తిరుగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే.. తప్పా చేతల్లో లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతుభరోసా వస్తదో.. లేదో..

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ప్రతి ఎకరానికి రూ.15వేలు ఇస్తానని చెప్పి కోత పెట్టి రూ.12వేలకు చేసింద్రు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంన్నర అవుతున్నా ఇప్పటికీ రైతుభరోసా ఊసే లేదు. నాకు 2.09 ఎకరాల భూమి ఉన్నది. మూడు పంటల నుంచి రైతుభరోసా జాడలేదు. ఇంతకూ రైతుభరోసా వస్తదా, రాదా అన్న అనుమానం నెలకొన్నది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నది. కానీ కాంగ్రెస్ సర్కారు ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదు.

- ఎస్.శాంతన్న రైతు, దొడగుంటపల్లి, పెద్దమందడి

ఎవరిని అడగాలో తెలియడం లేదు..

నాకు రెండెకరాల 34గుంటల భూమి ఉన్నది. పెట్టుబడులకు అరిగోస పడాల్సి వస్తున్నది. రూ.15వేలు పెట్టుబడి సాయం ఇస్తామని కాంగ్రెస్ ఓట్లప్పుడు చెప్పింద్రు. ఇప్పుడేమో రూ.12 వేలంటూ అవి కూడా ఇస్తలేరు. మూడెకరాల వరకు డబ్బులిచ్చినమని సర్కారోళ్లు చెబుతుండ్రు. నాకున్న రెండెకరాల 34గుంటలకే ఇప్పటికీ డబ్బులు జమకాలేదు. మిగతా రైతుల పరిస్థితి ఎట్లుందో, ఎవరిని అడగాలో తెలియడం లేదు. ఇంతకుముందే కేసీఆర్ సారు పాలనే బాగుండే. పెట్టుబడికి ఠంచన్‌గా డబ్బులు ఇస్తుండే. కరోనా టైంలో కూడా డబ్బులు పడినయి.

- మాసన్న, రైతు, కొత్తపల్లి గ్రామం, మదనాపురం మండలం

దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కూతురు ప్రీతిరెడ్డి, భరత్‌చంద్రారెడ్డి వివాహం శంషాబాద్ జీఎంఆర్ ఎరిన ఫంక్షన్‌హాల్‌లో గురువారం వైభవంగా జరిగింది. ఈ వేడుల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డితోపాటు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అలాగే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

– మూసాపేట, మార్చి 6

సాగునీరందించాలి

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పాన్‌గల్, మార్చి 6: రైతులు యాసంగిలో సాగుచేసిన పంటలు ఎండి పోకుండా సాగు నీందించాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అన్నారం సమీపంలో సాగు నీరు అందక ఎండిన పంటలను మాజీ ఎమ్మెల్యే బీరం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంజీకేఎల్ఐ మేజర్ కెనాల్-4 కాల్వ ద్వారా పంట పొలాలకు వెళ్లే కాల్వకు సరిపడా నీరందక వరి, వేరు శగ పంటలు ఉండిపోతున్నాయని, సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరో పించారు. ఇరవై రోజుల కిందట అన్నారంలో సాగునీటి కోసం పార్టీలకతీతంగా రైతులు ప్రధాన రోడ్డుపై ధర్నా చేపడితే, పెండిం గ్‌లో ఉన్న కాల్వకు మరమ్మతులు త్వరలో చేపట్టి సాగునీరందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు చేయడంలేదని విమర్శిం చారు. ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న రైతులపై కేసులు పెట్టడం ఎంతవరకు సమం జసమని ఆరో పిం చారు. కేవలం బీఆర్ఎస్ రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటని, రైతులపై పెట్టిన కేసులను బేషరతుగా ఉపసంహరిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో ఏనాడూ పంట తెండింది, తాగు నీటికి కరువన్నదిలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో సాగు నీరు లేక పంట తెండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులతో పాటు అన్నివర్గాల ప్రజలకు మేలు జర గిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలం చెందిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్య నాయుడు, మాజీ సర్పం చులు మేస్త్రీ రాములు, బాలస్వామి, ఉపసర్పంచ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వీరసాగర్, కురు మూర్తి, నవీన్‌రెడ్డి, రమేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అన్నారంలో పంటను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం

గంజాయి పట్టివేత

బిజినేపల్లి, మార్చి 6: మండలంలోని పలు గ్రామాల్లో గంజాయి విక్ర యాలు, సేవిస్తున్న ఐదుగురిని రిమాండ్ చేసినట్లు సీఐ కనకయ్య తెలిపారు. ఈ మేరకు గురువారం సాయంత్రం పీఎస్‌లో ఆయన మాట్లాడుతూ కొంతకాలంలో మెగా కంపెనీలో పనిచేస్తున్న ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన బిట్టుకుమార్‌రాజ్, పప్పుకుమార్ గంజాయి విక్ర యిస్తుండగా గుడ్లనర్వకు చెందిన మహేశ్, దుర్గాప్రసాద్, ఉద య్‌ వసంతా పూల్ గేటు వద్ద బుధవారం సాయంత్రం రెడ్‌హ్యాం డ్‌గా ఎస్సైలు శ్రీనివాస్, రాజశేఖర్, సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. వీరితో 909 గ్రాముల గంజా యి, రెండు సెల్‌ఫోన్లు, ఒక బైక్ స్వాధీనం చేసు కొని సీజ్ చేశారు. వీరిని రిమాం డ్‌ తర లిస్తున్నట్లు తెలిపారు.

ప్రయాణం.. ప్రాణసంకటం

- ఆర్టీసీ బస్సుల్లేక బొలేరోలో పరీక్షా కేంద్రానికి..
- ఇంటర్ విద్యార్థుల కష్టాలు వర్ణణాతీతం

మానవపాడు, మార్చి 6: పరీక్షా కేంద్రానికి రావడానికి విద్యార్థులు నానా యాతన పడుతున్నారు. మండల కేంద్రంలోని గంగు వెంకటకృష్ణారెడ్డి జూనియర్ కళా శాలలో ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో మానవపాడు, కేజీబీవీ, ఇటిక్యాల కళాశాలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. పరీక్షా సమ యానికి బస్సు సౌకర్యం లేక పోవడంతో విద్యార్థులు గూడ్సు వాహనాల్లో వచ్చి పరీక్ష రాస్తున్నారు. ఇటిక్యాలకు చెందిన విద్యార్థులు బుధ, గురువారం బొలేరోలో పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. ఒక్కో వాహనంలో సుమారు 60నుంచి 70 మంది విద్యార్థులు బొలేరోలో పరీక్షా కేంద్రానికి చేరుకొని పరీక్ష రాశారు. ఆర్టీసీ వారు పరీక్ష రాసేవారికి బస్సు సౌకర్యం కల్పించక పోవడంతో ఈ పరిస్థితి దాపురించింది. గూడ్సు వాహనాల్లో తరలిస్తుండడంతో విద్యార్థులు ప్రాణాలు అరచే తో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి పరీక్షా కేంద్రానికి చేరుకునేందుకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

బొలేరోలో పరీక్షా కేంద్రానికి వస్తున్న విద్యార్థులు

ఇంటర్ విద్యార్థికి దుఃఖపరీక్ష

- పరీక్ష అనంతరం తండ్రి అంత్యక్రియలకు హాజరు

అలం పుల్, మార్చి 6: మండలంలోని లింగనవాయికి చెందిన ఇంటర్ విద్యార్థి ఎస్‌కే సమీర్‌కు గురువారం దుఃఖ పరీక్ష ఎదురైంది. అలం పుల్ మండలంలోని లింగనవా యికి చెందిన మహ బూబ్‌ూషా కుమారుడు సమీర్ దేవరకద్ర కళా శాల వసతిగృహంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారం భమ య్యాయి. రెండో రోజు గురువారం ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా.. విద్యార్థి తండ్రి చని పోయాడని పిడుగు లాంటి వార్త వినాల్సి వస్తుందని కళలో కూడా ఊహిం చలేదు. అయినా గుండె నిబ్బరంతో భవి ష్య త్తు దృష్టిలో ఉంచుకొని అధ్యాపకుల సూచనలు మేరకు పరీక్షకు హాజర య్యాడు. పరీక్ష ముగిసిన తర్వాత తెలుగు పండుతు డైవ శ్రీనివాసులు విద్యార్థి సమీర్‌ను బైక్‌పై తీసు కొచ్చి లింగనవా యిలో పదిలి పెట్టాడు. బంధువులతో కలిసి విద్యార్థి తండ్రి అంత్య క్రియల్లో పాల్గొన్నాడు. ఈ వార్త సోషల్‌మీడి యాలో వైర ల్‌ అయింది. విద్యార్థి సమయ స్ఫూర్తి, అధ్యాపకుల సహా యాన్ని పలు వ్రూ మెచ్చుకున్నారు.

రంగంలోకి డ్రోన్‌ కాడవర్

సహాయక చర్యల్లో ఎన్‌డీఆర్ఎఫ్ రెస్క్యూ బృందం

- కేరళ నుంచి ఆర్మీ హెలికాప్టర్లలో దోమలపెంటకు చేరిక
- ఎస్ఎల్‌బీసీలో కార్మికుల జాడ కోసం అన్వేషణ
- టన్నెల్‌ను పరిశీలించిన ఐఐటీ నిపుణుల బృందం
- 150 మీటర్లు పాడైన టీబీఎం
- రెస్క్యూ టీంకు దిశానిర్దేశం..
- కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ
- పరిశీలించిన నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ

నాగర్‌క ర్నూల్/అచ్చం పేట, మార్చి 6 : ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న 8మంది కార్మికుల ఆచూకీ అంతుచిక్కడం లేదు. మృతదేహాల కోసం 13వ రోజురెస్క్యూ ఆపరేషన్ కొనసాగింది. ప్రతిరోజూ రెస్క్యూ బృందాలకు సవాళ్లు ఎదుర వ్రుతున్నాయి. టన్నె ల్‌లో చిక్కుకున్న వారి మృత డేహాలను గుర్తించేందుకు గురువారం కేరళ నుంచి రెండు క్యాడవర్ డాగ్స్‌ను రెండు ఆర్మీ హెలికాప్టర్లలో తెప్పిం చారు. మృత డేహాలను గుర్తించేందుకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్ రెస్క్యూ బృందాలు టన్నెల్‌లో చివరి పాయింట్ వరకు తీసు కొని వెళ్లారు. భూమిలో అయిదు అడుగుల లోపల మనిషి మృతదేహాలున్నా.. వాటిని గుర్తిం చడంలో క్యాడవర్ డాగ్స్ పనిచేస్తాయని అధికారులు అంటున్నారు. ఈ డాగ్స్‌ను శవ కుక్కులు అని కూడా పిలుస్తారు. టన్నె ల్‌లో చిక్కుకున్న మృతదేహాలకు సంబంధిం చిన ఆనవాళ్లు ఎట్టి పరిస్థితుల్లో గుర్తించే అవకాశం ఉంది. శవాలున్న ప్రదేశాన్ని గుర్తించిన అనంతరం రెస్క్యూ బృందాలు తవ్వకాలు జరిపి మృతదేహాలను బయటకు తీయనున్నారు. క్యాడవర్ డాగ్స్‌తో రాత్రి వరకు టన్నెల్‌లో మృతదేహాలున్న ప్రదేశాలను గుర్తించిన అనంతరం శుక్రవారం ఉదయం ఆర్మీ హెలీకాప్టర్లు తిరిగి కేరళ వెళ్లనున్నాయి. ఐఐటీ నిపుణుల బృందం టన్నె ల్‌లోకి వెళ్లి పరిస్థితిని పరి శీలిం చాలి. కన్వేయర్ బెల్టు మరమ్మతులు పూర్తి చేశారు. 12కిమీ వరకే ఉన్న కన్వేయర్ బెల్టును 13కిమీ వరకు సరిచే శారు. కన్వేయర్ బెల్టును సరిచేసినా.. లోపల నుంచి బురద, మట్టిని బయటకు పంపే ప్రక్రియ చేపట్టలేదు. రాత్రి నుంచి కన్వేయర్ బెల్టు ద్వారా బయటకు మట్టి, బురద పంపించి సహాయక చర్యలు వేగవంతం చేస్తామని అధికారులు అంటున్నారు.

దక్షిణ మధ్యరైల్వే బృందంతో..

దక్షిణ మధ్య రైల్వే రెస్క్యూ బృందం టీబీఎం మిషన్ పరికరాలను గ్యాస్‌కట్టర్ ద్వారా కటింగ్ చేసి లోకో ట్రైన్ ద్వా రా బయటకు తరలిస్తున్నారు. టీబీఎం మిషన్ ముందు భాగంలో పరికరాలు తొలగించి మినీ జేసీబీని లోపలికి పంపి యంత్రాల ద్వారా సహాయక చర్యలు మరింత వేగవంతం చేసేం దుకు చర్యలు చేపట్టారు. జీపీఆర్ డేటా సర్వే ఆధారంగా 8ప్ర దేశాలను గుర్తించగా.. నాలుగు ప్రదేశాల్లో తవ్వకాలు జరిపారు. అక్కడ మృతదేహాలకు సంబం ధించి ఎలాంటి ఆచూకీ లభించలేదు. రెస్క్యూ బృందాలు మరో నాలుగు ప్రదేశాల్లో తవ్వకాలు జరుపుతున్నారు. టీబీఎం మిషన్‌పైన భారీగా పేరుకుపో యిన మట్టి, బురద గట్టిగా మారింది. ఆ ప్రదేశంలో అగ్నిమాపక రెస్క్యూ సిబ్బంది ఫైర్‌డిట్స్ ద్వారా నీటిని కొట్టి గట్టిగా ఉన్న మట్టిని బురదగా చేస్తూ మిషన్‌పై నుంచి కిందికి జరి పోయేి ధ్రువగా నీళ్లను కొడుతూ సహాయక చర్యలు చేపట్టారు. శుక్రవారం నుంచి యంత్రాలు లోపలికి తీసుకెళ్లి బురద, శకలాలను బయటకు పంపనున్నారు. లోకోట్రైన్ బోగీలు సరి పోకడం లేదని భావించిన అధికారులు మరో రెండు బోగీలు తయారు చేయిస్తున్నారు. టన్నెల్‌లోకి భారీగా ఉబికి వస్తున్న నీటి ఊటను అదే మాదిరిగా డీవాటరింగ్ ప్రక్రియ ద్వారా బయటకు పంపుతున్నారు. రెస్క్యూ బృందాలకు సహకారంగా స్నిపర్ డాగ్స్ ద్వారా మృత డేహాలు గుర్తించే అవకాశం ఉంది.

సహాయక చర్యల పరిశీలన

ఎస్ఎల్‌బీసీ టన్నె ల్‌లో సహాయక చర్యలను గురువారం సాయంత్రం కేంద్రం నుంచి వచ్చిన మినిస్ట్రీ ఫర్ హోమ్ అఫైర్స్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సెక్రటరీ కల్నల్ కీర్తి ప్రతా ఝింగ్ పర్య వేక్షించారు. ఢిల్లీ నుంచి వచ్చిన అధికారికి రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కార్యదర్శి అరవింద్‌కుమార్ టన్నెల్‌లో ప్రస్తుత పరిస్థితులు, సహాయక చర్యలను వివరించారు. టన్నెల్‌లోపల 13:650 కిలోమీటర్ల ప్రాంతంలో టన్నెల్ బోర్ మిషన్‌పై రాళ్లు, మట్టి పడి దాదాపు 150 మీటర్ల పొడ వ్రున్న టన్నెల్ బోర్‌మిషన్ పూర్తిగా ధ్వంస మైందని, అందులోనే 8మంది ఇరుక్కు పోయి ఉన్నట్లు వివరించారు. నీరు రావడం, మట్టి, రాళ్లతో కలిసి పోయిందన్నారు. ప్రస్తుతం టీబీయం మిషన్‌ను కొద్దికొద్దిగా కట్ చేస్తూ కార్మికులు ముందుకు అన్వే షిస్తున్నారని తెలిపారు. కార్మికులను గుర్తించడానికి కేరళ నుంచి క్యాడవర్ డాగ్స్‌ను రప్పించినట్లు వివరించారు. కన్వేయర్ బెల్టు పనిచేయడం ప్రారంభమైందని, మట్టిని బయటకు పంపించే ప్రక్రియ మొదలైతే సహాయక చర్యలు వేగవంతమవుతాయని తెలిపారు. అనంతరం టన్నె ల్‌లోకి ఎన్‌డీఆర్ఎఫ్, కేరళ నుంచి వచ్చిన క్యాడవర్ డాగ్‌స్క్వాడ్‌తో కలిసి సాయంత్రం టన్నె ల్‌లోకి వెళ్లారు. క్యాడవర్ డాగ్స్‌ను ఎక్కడి నుంచి తీసుకెళ్లాలి, ఏప్రాంతంలో చూపిం చాలనే విషయాన్ని పరిశీలించి శుక్రవారం ఉద యాన్నే క్యాడవర్ డాగ్స్‌ను స్క్వాడ్‌తో సహా పంపిం చున్నట్లు తెలిపారు. కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, డోగ్ర రెజిమెంట్ కమాండెంట్ పరిక్షిత్ మెహ్రా, ఎన్‌డీఆర్ఎఫ్ కమాం డెంట్ ప్రసన్న, జయప్రకాశ్ అసోసియేషన్ ఎండీ పంక జ్‌ కౌర్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం టన్నెల్ వద్ద ఐఐటీ నిపుణులు, సింగరేణి సాంకేతిక నిపుణులు, సైనిక అధికారులు, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఐఐటీ నిపుణులు, సైనిక అధికారులు టన్నెల్‌లోకి వెళ్లారు. ఒక చివర నుంచి మట్టితీస్తూ ఎక్సలెటర్‌పై వేస్తూ నీటిని మరోవైపు మళ్లిస్తూ ముందుకు సాగాలని సూచించారు. సింగరేణి సిబ్బందితోపాటు యంత్రాల సహకారం తీసుకుంటూ మనుషులు బురదను బయటకు తరలించేం దుకు సమన్వయంతో పనిచే యాలని సూచిం చారు. మధ్యాహ్నం వరకు టన్ని ల్‌లోపల పనిచే సేవారికి కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

టన్నెల్‌లోకి క్యాడవర్ డాగ్స్‌తో వెళ్తున్న సిబ్బంది

'జోగుళాంబ' ఈవో, ప్రధాన అర్చకుడిపై విచారణ

గద్వాల అర్బన్, మార్చి 6: కొంతకాలంగా జోగు ళాంబ ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఆలయ ఈవో పురేందర్, ప్రధాన అర్చకుడు ఆనం డోర్మ పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పడినట్లు అరోప ణలు వినిషిస్తున్నాయి. వీరి అవినీతికి సంబంధించిన వ్యవ హారాలు వివిధ పత్రికల్లో రావడంతో దేవాదాయ శాఖ ఉన్న తాధికారులు స్పందించి విచారణ చేపట్టినట్లు తెలిసింది. ఈవో పురేందర్‌తో పాటు ప్రధాన అర్చకుడు ఆనంద్‌శర్మను వేర్వేరుగా దేవదాయ శాఖ ధికారులు విచారించినట్లు తెలిసింది. వీరి వద్ద నుంచి అమ్మవారి ఆలయానికి సంబంధించి ఖర్చుల రికార్డుల తో పాటు భక్తులు సమర్పించిన కానుకలు, దాతల విరాళాలు తదితర వ్యవహారాల గురించి లోతుగా విచారించినట్లు సమాచారం. అలాగే ఆల యానికి సంబంధించిన భూముల కౌలు వ్యవహారం తోపాటు ఆలయ భూమిని